**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్ధాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA


Telangana | సంపుటి:1, సంచిక:234 | volume: 1, Issue:234 | మంగళవారం 24 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00


## పశ్చిమాసియా పరిస్థితులపై లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రకటన




**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఈ సంక్షోభాన్ని యుద్ధంతో కాకుండా దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో శాంతి స్థాపన కోసం భారత్ నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నదని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, వాటి ప్రభావం దీర్ఘకాలం కొనసాగవచ్చని హెచ్చరించారు. ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ దళాల దాడులు, హోర్ముజ్ జలసంధి మూసివేతతో అంతర్జాతీయంగా చమురు సరఫరాపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో, భారత్ పరిస్థితిని సమగ్రంగా పర్యవేక్షిస్తున్నదని ప్రధాని పేర్కొన్నారు. సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ ముందుగానే సిద్ధమైందని ప్రధాని తెలిపారు. గత దశాబ్దంలో ముడి చమురు నిల్వల సామర్థ్యాన్ని పెంచినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ వద్ద సుమారు 53 లక్షల మెట్రిక్ టన్నుల వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. ఇవి ఆయిల్ కంపెనీల నిల్వలకు భిన్నమని తెలిపారు. అలాగే రిఫైనరీ సామర్థ్యాన్ని కూడా గత 11 సంవత్సరాల్లో పెంచుకున్నామని చెప్పారు. వ్యవసాయ రంగంపై కూడా ఈ సంక్షోభ ప్రభావం పడే అవకాశం ఉందని, అయితే రైతులకు అవసరమైన ఎరువులను సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రధాని స్పష్టం చేశారు. కోవిడ్ సమయంలో లాగా రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు అన్ని విధాలుగా మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు మొదలైన తర్వాత ఇప్పటివరకు 3.75 లక్షల మంది భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు ప్రధాని తెలిపారు. కేవలం ఇరాన్ నుంచే 1000 మందిని రక్షించామని, వారిలో 700 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు ఉన్నారని వెల్లడించారు. ఈ సంక్షోభ ప్రభావాన్ని తగ్గించేందుకు స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక వ్యూహాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభంపై భారత పార్లమెంట్ ఒకే స్వరం వినిపించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. యుద్ధం జరుగుతున్న దేశాలతో భారత్‌కు ఉన్న వాణిజ్య సంబంధాలు దృష్ట్యా ఈ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇథనాల్ మిశ్రమ విధానం ద్వారా భారత్ ఇంధన దిగుమతులను గణనీయంగా తగ్గించుకున్నదని కూడా వివరించారు.

## విద్యుత్ శాఖ సిబ్బంది కుటుంబాలకు రూ.1 కోటి బీమా చెక్కులు




**హైదరాబాద్:** విద్యుత్ శాఖలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, ప్రతి కుటుంబానికి రూ.1 కోటి చొప్పున ప్రమాద బీమా చెక్కులను అందజేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల సమక్షంలో బాధిత కుటుంబాలకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో మరణించిన ఓర్సు సురేష్, ముఖ్తార్ బేగ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా చెక్కులు అందజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంలో ముందుండిన విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగులు సేవల సమయంలో ఎదుర్కొనే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ విధమైన బీమా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాల విస్తరణపై కూడా ముఖ్యమంత్రి వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. సీపెక్ సర్వే ప్రకారం గుర్తించిన కుటుంబాలందరికీ రూ.5 లక్షల బీమా వర్తింపజేస్తున్నామని చెప్పారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ప్రత్యేక కుటుంబ బీమా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకు ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని అసెంబ్లీ సమావేశాల సమయంలో నిర్వహించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించే విధంగా సంక్షేమ చర్యలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో పలు శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉద్యోగుల సంక్షేమం, భద్రతపై ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ చర్యలు బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, ఉద్యోగుల్లో విశ్వాసాన్ని పెంచుతాయని భావిస్తున్నారు.

## కోల్డ్ స్టోరేజ్ కూలిపోవడంతో నలుగురు మృతి



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం మధ్యాహ్నం ఒక కోల్డ్ స్టోరేజ్ భవనంలోని కొంత భాగం కూలిపోవడంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారు. ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో 12 మంది గాయపడ్డారు. ఘటనతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు గంటల పాటు శ్రమించారు. ఈ సందర్భంగా అమ్మోనియా గ్యాస్ లీక్ కూడా చోటుచేసుకోగా, దాన్ని అదుపులోకి తీసుకువచ్చారు. పరిస్థితి ప్రస్తుతం నియంత్రణలో ఉందని అధికారులు తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇదే స్థాయిలో పరిహారం ప్రకటించడంతో బాధిత కుటుంబాలకు కొంత ఊరటనిచ్చే ప్రయత్నం చేసింది.

## ఖనిజ రంగంలో భారీ మార్పులు...




**న్యూఢిల్లీ:** దేశ ఖనిజ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. జాతీయ జిల్లా ఖనిజ ఫౌండేషన్ సదస్సు 2026లో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, ఏడో విడత కీలక ఖనిజ బ్లాక్‌ల వేలాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ విడతలో మొత్తం 19 ఖనిజ బ్లాక్‌లను వేలానికి ఉంచుతున్నట్లు తెలిపారు. దేశంలో ఖనిజ వనరుల వినియోగాన్ని సమర్థవంతంగా పెంచడమే ఈ చర్యల ప్రధాన లక్ష్యమని వివరించారు. ఇప్పటివరకు నిర్వహించిన ఆరు విడతల వేలాల్లో మొత్తం 46 ఖనిజ బ్లాక్‌లు విజయవంతంగా కేటాయించబడ్డాయని మంత్రి వెల్లడించారు. ఈ ప్రక్రియ ద్వారా దేశ ఖనిజ రంగంలో పారదర్శకత పెరిగిందని, కొత్త పెట్టుబడిదారులకు అవకాశాలు విస్తరించాయని తెలిపారు. ముఖ్యంగా ఈసారి కొత్త అన్వేషణ సంస్థలు గుర్తించిన బ్లాక్‌లను కూడా వేలంలో చేర్చడం ద్వారా పోటీని మరింత పెంచుతున్నామని పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో ఖనిజ రంగంలో సంస్కరణలు వేగంగా జరుగుతున్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పారదర్శక విధానాలు, సాంకేతిక వినియోగం, సమర్థవంతమైన పరిపాలనతో ఈ రంగం అభివృద్ధి దిశగా పయనిస్తున్నట్లు తెలిపారు. తక్కువ కాలంలోనే అనేక కీలక మార్పులు సాధించామని, ఖనిజ వనరుల వినియోగం, అన్వేషణ, కేటాయింపు ప్రక్రియల్లో స్పష్టత తీసుకువచ్చామని వివరించారు. ప్రైవేట్ రంగం ఈ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి తెలిపారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా ఖనిజ రంగంలో మరింత వృద్ధిని సాధించవచ్చని చెప్పారు. దేశ ఆర్థికాభివృద్ధిలో ఖనిజ రంగం కీలక భాగమని, ఈ రంగంలో చేపడుతున్న సంస్కరణలు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తాయని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో ఖనిజ వనరుల వినియోగం మరింత పెరిగి దేశ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఇంధన సంక్షోభం

## నగరంలో పెట్రోల్ బంకుల మూత



**హైదరాబాద్:** ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశంలో ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న పెట్రోల్ బంకులు తాత్కాలికంగా మూతపడటం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ప్రధాన కూడళ్లలో ఉన్న బంకులు కూడా వరుసగా మూతబడుతున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. సోమాజిగూడ, ఎస్సార్ నగర్ వంటి కీలక ప్రాంతాల్లోని పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తున్నాయి. దీంతో వాహనదారులు అందుబాటులో ఉన్న కొద్ది బంకుల వద్ద బారులు తీరుతూ గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పెట్రోల్ బంకుల యజమానులు చెబుతున్న వివరాల ప్రకారం, యుద్ధానికి ముందు చమురు కంపెనీలు క్రెడిట్ సదుపాయం కల్పించేవని, ప్రస్తుతం ఆ సౌకర్యాన్ని నిలిపివేశారని తెలుస్తోంది. కొత్తగా ఇంధన సరఫరా పొందాలంటే ముందస్తుగా డబ్బులు చెల్లించాల్సి వస్తోందని, దీనివల్ల సరఫరా మరింత ఆలస్యమవుతోందని వారు అంటున్నారు. దీంతో చిన్న స్థాయి బంకులు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయి. ఇదిలా ఉండగా, ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం కొంత ఉపశమనంగా భావిస్తున్నారు. ఇరాన్ కూడా ఈ నిర్ణయానికి సానుకూలంగా స్పందించే అవకాశమున్నట్లు సమాచారం. అయితే పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి రావడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## అమెరికా ఇరాన్ మధ్య మాటల యుద్ధం మళ్లీ వేడెక్కింది



**డెస్క్:** అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి మాటల యుద్ధం వేడెక్కింది. ఇరాన్‌పై సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా, ఆ ప్రకటనను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ట్రంప్‌తో తాము ఎలాంటి చర్చలూ జరపలేదని స్పష్టం చేస్తూ, తమ హెచ్చరికలతోనే ఆయన వెనక్కి తగ్గారని ఇరాన్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో చేసిన ప్రకటనలో, గత రెండు రోజులుగా ఇరాన్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని పేర్కొన్నారు. ఆ నేపథ్యంలో ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, మౌలిక సదుపాయాలపై దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని రక్షణ శాఖను ఆదేశించినట్లు తెలిపారు. చర్చల ఫలితాన్ని బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. అయితే ఈ ప్రకటనకు ఇరాన్ వెంటనే ఘాటుగా స్పందించింది. అమెరికాతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి సంప్రదింపులు జరగలేదని ఇరాన్ అధికారిక మీడియా వర్గాలు తేల్చిచెప్పాయి. తమ హెచ్చరికల వల్లే ట్రంప్ వెనక్కి తగ్గారని, తన ఓటమిని దాచుకోవడానికి చర్చల నాటకం ఆడుతున్నారని ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ కథనం పేర్కొంది. యుద్ధ నివారణ కోసం గల్ఫ్ దేశాలు చొరవ తీసుకున్నప్పటికీ, తాము చర్చల ప్రతిపాదనను తిరస్కరించామని కూడా ఇరాన్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ట్రంప్ ప్రకటన అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం చూపింది. ముడి చమురు ధరలు గణనీయంగా పడిపోవడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కలకలం రేగింది. ఒకవైపు అమెరికా చర్చలు జరిగాయని చెబుతుండగా, మరోవైపు ఇరాన్ ఖండించడం గందరగోళానికి దారితీస్తోంది. పరిస్థితులు ఎలా మారుతాయో అన్న అనిశ్చితి ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోంది.

# పశువుల ఆరోగ్యానికి గాలికుంటు టీకాలు తప్పనిసరి

**–ధర్మారం సర్పంచ్:చింతిరెడ్డి పద్మ...**

**శంకరపట్నం:మార్చి23(మనవార్త ప్రతినిధి)**పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించి,పశువుల



ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ధర్మారం సర్పంచ్ చింతిరెడ్డి పద్మ సూచించారు.సోమవారం శంకరపట్నం మండలం ధర్మారం గ్రామ సర్పంచ్ చింతి రెడ్డి పద్మ ఆధ్వర్యంలో 198 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడుతూ,,పాడి రైతులు తమ పశువులకు సమయానికి టీకాలు వేయించడం వల్ల వ్యాధి వ్యాప్తిని అరికట్టడంతో పాటు పాల ఉత్పత్తి తగ్గకుండా కాపాడుకోవచ్చన్నారు.అలాగే దూడల్లో మరణాలను నివారించి అవి ఆరోగ్యంగా ఎదిగేలా చేయవచ్చని తెలిపారు.నాలుగు నెలల వయసు దాటిన ప్రతి దూడలకు,ఆవులకు,గేదెలకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి మాధవరావు,సిబ్బంది సందీప్,అమర్ ఖాన్,సాయి కిరణ్,గోపాలమిత్రలు మొండయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో సీట్ సాధించిన వంకాయగూడెం విద్యార్థి

**– అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు: శ్రీలత రావు...**

**శంకరపట్నం:మార్చి23(మనవార్త ప్రతినిధి)**పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చని ప్రైమరీ స్కూల్ హెచ్ఎం



శ్రీలత రావు అన్నారు.జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష–2026 లో ప్రవేశం సాధించిన శంకరపట్నం మండలం వంకాయగూడెం ప్రాథమిక పాఠశాల ఐదవ తరగతి విద్యార్థి రౌతు కృష్ణ కార్తీక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్వకుంట్ల శ్రీలతరావు,గ్రామ సర్పంచ్ మల్లేష్ అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,,పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులందరూ కృష్ణ కార్తీక్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.పాఠశాలలో చదివే విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని సీట్లు సాధించాలని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.క్రమశిక్షణ,ఏకాగ్రత,పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చని కృష్ణకార్తీక్ నిరూపించారని తెలిపారు.కృష్ణ కార్తీక్ కు నవోదయలో సీటు రావడంతో తల్లిదండ్రులు రౌతు పావని–కిరణ్,వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# అసెంబ్లీ ముట్టడికి అడ్డుకట్ట...




**–బీజేపీ నేతల ముందస్తు అరెస్టు...**

**ఇల్లంతకుంట,మార్చి 23 (మన వార్త ప్రతినిధి);**అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని సీనియర్ నాయకుడు దేశెట్టి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.సోమవారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఇల్లంతకుంట మండల బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో అవినీతి, కమిషన్ల పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పిలుపు మేరకు నిర్వహించిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి పాలన అసమర్థంగా కొనసాగుతోందని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ముందస్తు నిర్బంధాలు,అరెస్టులతో తమ ఉద్యమాన్ని అణచివేయలేరని హెచ్చరించారు.ముందస్తు అరెస్టు చేయబడిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్,సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్,మేకల మల్లేశం,మామిడి హరీష్,మండల నాయకులు నాగ సముద్రాల సంతోష్,తిప్పారపు శ్రవణ్,గుంటి మహేష్,పినికాశి అనిల్ తదితరులు ఉన్నారు.

# ప్రజావాణికి గైహాజరైన అధికారులపై కలెక్టర్కు ఫిర్యాదు చేస్తా...

**–తహశీల్దార్ మాలతి....**

**చిన్న శంకరంపేట మార్చి 23( మన వార్త ప్రతినిధి)**




ప్రజావాణి కార్యక్రమానికి గైహజరైన అధికారుల నివేదికను జిల్లా కలెక్టర్కు పంపించడం జరుగుతుందని, ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి మండల అధికారులు తప్పకుండా హాజరు కావాలని తహశీల్దార్ మాలతి తెలిపారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తహశీల్దార్ మాలతి ఆధ్వర్యంలో నిర్వహించారు ప్రజావాణి కార్యక్రమానికి రెండు దరఖాస్తులు రావడం జరిగింది మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా నేటి ప్రజావాణి కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ కు సంబంధించిన యాదగిరిరావు హాజరు కాగా విద్యుత్ శాఖకు సంబంధించి సబ్ ఇంజనీర్ జీవన హాజరయ్యారు ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీలత రెవెన్యూ కార్యాలయం నుండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు మహిళ శిశు సంక్షేమ శాఖ నుండి సూపర్వైజర్ అంజమ్మ లు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా తహశీల్దార్ మాలతి మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని నేటి ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకాని అధికారుల వివరాలను జిల్లా కలెక్టర్కు అందించడం జరుగుతుందని ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆమె తెలిపారు మండలంలోని ప్రజలు వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని జిల్లా కేంద్రానికి వెళ్లి తమ సమస్యలు తెలిపేందుకు ఇబ్బందులు ఎదురవుతాయని ప్రజల క్షేమం కోసం మండల కేంద్రాలలోనే తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**శంకరపట్నం:మార్చి23(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన అంతడుపుల



నరేష్ ఇటీవల మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.టీపీసీసీ సభ్యులు,మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.10 వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యం అందజేశారు.బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యం కల్పించి,భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టె మధు,నాయకులు పొన్నోజు సదానందం,బొమ్మన గట్టయ్య,అంతడుపుల సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ముఖాల్లో ఆనందం చూడడమే రైతు పక్షపాతి సిఎం రేవంత్ రెడ్డి ధ్యేయం



**ఎల్లారెడ్డిపేట మార్చి 23 :(మన వార్తా ప్రతినిధి)**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య తొలి విడత ఎకరా వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు జమ సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం రైతుల ముఖాల్లో ఆనందం చూడడమే రైతు పక్షపాతి అయిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య రైతు జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాసరెడ్డి లు అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి విడత రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ. 6,వేలు చొప్పున రైతుల బ్యాంక్ అకౌంట్లలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి ఎకరా వరకు భూమి ఉన్న రైతులకు సిద్దిపేట జిల్లా నర్మెటలో లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన సందర్భంగా రైతు భరోసా నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ చేసినందుకు వారు సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు,రాష్ట్రవ్యాప్తంగా 68,89,955 మంది రైతులకు సంబంధించి మొత్తం 57.44 లక్షల ఎకరాలకు రూ.3,446.94 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు, అకౌంట్లలో రైతు భరోసా పథకం కింద మొత్తం రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. తొలి విడతలో ఎకరా వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు జమ కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, సర్పంచులు బాపురెడ్డి కిషన్ , ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి, గణపతి నాయక్ సూడిది రాజేందర్ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి రాయిశం గుప్తా రాములు బండారి బాల్రెడ్డి నంది కిషన్ గోగూరి శ్రీనివాస్ రెడ్డి సాయి ప్రేమ్ గుర్రాల రాజిరెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుంభాల సుధాకర్ రెడ్డి సిరిపురం మహేందర్ సంతోష్ జనార్ధన్ వంగ శ్రీకాంత్ రెడ్డి సూర వెంకటీ , ఎల్లా గౌడ్ బాలచందర్ యాదవ్, ఇమామ్ బాయి చందు జంగ బుచ్చిరెడ్డి బాబాన్న , కస్తూరి ప్రవీణ్ రెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ రమేష్ గౌడ్ గుడ్ల శ్రీనివాస్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు,

# వెల్దండ మండల కేంద్రంలోని గ్రామ ల అభివృద్ధే ధ్యేయం...

**–గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్...**

**కల్వకుర్తి మార్చి 23 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో సర్పంచ్ మట్ట యాదమ్మ



వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామ శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో సోమవారం రెండవ వార్డు లో సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు.వెల్దండ మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దడమే తన బాధ్యతగా ముందుకెళ్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి బస్నమోని శ్రీనివాస్, పాలాది మల్లీశ్వరి రంగనాథం ,గ్రామ కార్యదర్శి గిరి గౌడ్,ముదికొండ రమేష్,మారేపల్లి శ్రీను,శిరుశనగండ్ల శేఖర్,రవీందర్ రెడ్డి,బయ్య మల్లయ్య,ఆనంద్,రాజు తదితరులు పాల్గొన్నారు

# బెజ్జంకిలో భగత్ సింగ్,రాజ్,సుఖ్ దేవ్ ల 95 వ వర్ధంతి వేడుకలు

**–సమాజంలో మార్పు కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం...**

**–ఏఐవైఎఫ్ బెజ్జంకి మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్...**

**బెజ్జంకి, మార్చి 23(మన వార్త ప్రతినిధి )**బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా భారత యువతకు దిశను చూపించిన




స్వాతంత్ర్య సమరయోధుడు సమసమాజ స్వాప్నికుడు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 95 వర్ధంతిసందర్భంగా సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోఅఖిల భారత యువజన సమాఖ్య బెజ్జంకి మండల కార్యదర్శి దొంతరవేని మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బెజ్జంకి గ్రామ ఉపసర్పంచ్ దుమాల మహేష్ భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అంతరమైన మహేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరయోధుడు యువ విప్లవకారుడు భగత్ సింగ్ భారత స్వాతంత్ర పోరాటంలో యువ విప్లవకారుడు సర్దార్ భగత్ సింగ్ వీరోచిత పోరాటాలు నిర్వహించారని, భగత్ సింగ్ పేరు వింటేనే బ్రిటిష్ పాలకుల గుండెల్లో దడ పుట్టించేదని, గుర్తుచేస్తూ, బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను కుట్ర కేసు విధించి జైల్లో ఇబ్బందించారు. 1931 మార్చి 23 నాడు 23 సంవత్సరంలో కూడా నిన్నునే కామ్రేడ్ భగత్ సింగ్ ను ఆయన సలహాదారు రాజు గురు సుఖదేవులు బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష విధించిందనీ, విప్లవ వీరుల మరణం దేశ యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకమైనదని, భగత్ సింగ్ భారత ప్రజల హృదయా ల్లో ఎప్పటికీ నిలిచిపోయి ఉంటారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు బోనగిరి శ్రావణ్, రొడ్డ చరణ్,రావుల రాజు,చిలుముల శ్రీనివాస్,బండిపెల్లి సాయి వర్ధన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం గాడ్కోల్ రైతు వేదికలో వార్డు మెంబర్లకు ఘనంగా శిక్షణ ప్రారంభం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం(మన వార్త) మార్చ్ 23** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండల కేంద్రం గాడ్కోల్ గ్రామపంచాయతీ రైతు వేదికలో 11 గ్రామపంచాయతీలకు చెందిన వార్డు మెంబర్లకు శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఎంపీడీవో మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది.ట్రైనర్లు నరేష్, నాగేష్, బాలకృష్ణ మార్గదర్శకత్వంలో వార్డు మెంబర్లకు గ్రామపాలన, అభివృద్ధి కార్యక్రమాలు, బాధ్యతలు వంటి కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు.ఐదు రోజులపాటు కొనసాగనున్న ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో పాలనను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వార్డు మెంబర్లను సిద్ధం చేయడమే లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

# కార్మికుడి దారుణ హత్య నిందితుల కోసం గాలింపు చేపట్టిన పోలీసులు...




**చిన్న శంకరంపేట మార్చి 23 ( మన వార్త ప్రతినిధి )** పొట్టకూటి కోసం వచ్చిన యువకుడ్ని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసిన ఘటన చిన్న శంకరంపేట మండల పరిధిలోని మిర్జాపల్లి గ్రామ శివారులో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది, ఝార్ఖండ్ రాష్ట్రం హిమ్మం జిల్లా కు చెందిన హేమరామ్(20) మిర్జాపల్లి గ్రామ శివారులో నీ ఓ పరిశ్రమలో కార్మికునిగా పనిచేస్తున్నారు, మిర్జాపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అతి కిరాతకంగా ముఖంపై బండరాయితో కొట్టి హత్య చేశారు, విషయాన్ని తెలుసుకున్న తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ రామాయంపేట సిఐ వెంకట్ రాజా గౌడ్ చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ లు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు, క్లూస్ టీం సభ్యులు, డాగ్ స్క్వాడ్ సభ్యులు వివరాలు సేకరించారు, మృతదేహం వద్ద లభించిన వస్తువుల ఆధారంగా వివరాలు సేకరించారు, మృతదేహం నుండి జాగిలం మిర్జాపల్లి రైల్వే స్టేషన్ వద్దకు వెళ్లి ఆగిపోయింది, పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులను పోలీసులు విచారించారు, ఈ సందర్భంగా తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు, హత్యస్థలం నుండి పూర్తి వివరాలను సేకరిస్తున్నామన్నారు, పరిశ్రమ ప్రతినిధి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## డివైడర్ను ఢీకొన్న ఆటో-బొప్పాపూర్ గ్రామానికి చెందిన బొమ్మనవేణి రాజుకు తీవ్ర గాయాలు



**ఎల్లారెడ్డిపేట మార్చి23: (మన వార్తా ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పాత బస్టాండ్ సమీపంలో సమయం 05:45 నిమిషాల ప్రాంతంలో కప్ సాసర్ డివైడర్ను ఢీకొని ఆటో (టూ 23 ు 1869) పల్టీలు కొట్టి డ్రైవర్ బొమ్మనవేణి రాజు (41) కు తీవ్ర గాయాలయ్యాయి, వివరాల్లోకి వెళితే బొమ్మనవేణి రాజు వృత్తి రీత్యా ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తుంటాడు, ప్రతిరోజు ఉదయం కరీంనగర్ డైరీ కి సంబంధించిన పదిర, పోతిరెడ్డిపల్లి,హరిదాస్ నగర్ పాల కేంద్రాల నుండి పాలు సేకరించి ఎల్లారెడ్డిపేట డైరీలో డెలివరీ చేస్తుంటాడు ప్రతిరోజు లాగే ఈరోజు పదిర గ్రామం నుండి పాలు తీసుకొని గొల్లపల్లి వైపు వస్తుండగా ఎల్లారెడ్డిపేట కప్ సాసర్ వద్ద ఉన్న డివైడర్ పైకి వెనుక టైరు ఎక్కడంతో ఆటో పల్టీలు కొట్టి తలకు తీవ్ర గాయాలయి రక్తపు మడుగులో ఉన్న రాజును బిజెపి నాయకులు గమనించి స్థానిక ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించి చికిత్సను అందించి కుటుంబ సభ్యులకు తెలిపారు, ప్రస్తుతం రాజు ప్రస్తుతం రాజు కోమ స్థితిలో ఉన్నాడు,రాజుకు భార్య భాగ్యలక్ష్మి ఉన్నారు, విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు, స్థానికులు డివైడర్ కు రేడియం లాంటి సేఫ్టీ లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు

## పరిశ్రమ ఏర్పాటు పనులు అడ్డుకొని ఆందోళన చేపట్టిన గ్రామస్తులు...



**చిన్న శంకరంపేట మార్చి 23 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండల పరిధిలోని కామారం గ్రామ శివారులో నిర్మిస్తున్న పరిశ్రమ పనులను గ్రామస్తులు అడ్డుకున్నారు సోమవారం మండల పరిధిలో కామారం గ్రామ శివారులోని 103 సర్వే నెంబర్ లో నిర్మిస్తున్న పాత టైర్ ల నుండి ఆయిల్ తీసే పరిశ్రమ పనులను పరిశ్రమ యజమాన్యం పనులు చేపట్టగా విషయాన్ని తెలుసుకున్న కామారం గ్రామస్తులు సంఘటన స్థలానికి వెళ్లి పనులను అడ్డుకొని ఈ పరిశ్రమ మాకు వద్దు అంటూ ఆందోళన చేపట్టారు, ఇలాంటి పరిశ్రమలు ఇంతకుముందే మా గ్రామ శివారులో రెండు ఉన్నాయని వాటి వల్ల దుర్వాసన, కాలుష్యాన్ని భరించలేకపోతున్నామన్నారు పంట పొలాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, నూతనంగా ఏర్పాటు అయ్యే పరిశ్రమ గ్రామానికి సమీపంలో ఉన్నదని ప్రక్కనే చెరువు కూడా ఉన్నదని పరిశ్రమ ఏర్పాటు అయితే గ్రామ వదిలి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ విషయంపై ఇంతకుముందే జిల్లా అదనపు కలెక్టర్కు పరిశ్రమ నిర్మాణానికి అనుమతులు ఇవ్వద్దని ఫిర్యాదు చేశామని గ్రామస్తులు ఈ సందర్భంగా గుర్తు చేశారు, ప్రజలకు హాని చేసే పరిశ్రమ నిర్మాణాలు తమ గ్రామ శివారులో చేపట్ట వద్దని గ్రామస్తులు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్ తో పాటు పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

**-పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతుల ఆదాయం పెరుగుతుంది...**

**-గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్....**

**గజ్వేల్, మార్చి 23 మన వార్త ప్రతినిధి** పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ



వెటర్నరీ దవాఖాన సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, పాడి రైతులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ, పశుసంవర్ధక రంగం బలోపేతం కావడమే కాకుండా రైతుల ఆర్థిక స్థిరత్వం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పాడి పశువుల ఆరోగ్యం బాగున్నప్పుడే రైతులకు ఆదాయం పెరుగుతుందని, పట్టణ సమగ్ర అభివృద్ధితో పాటు పశుసంవర్ధక రంగ పురోగతికి కూడా మున్సిపాలిటీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పద్మాబాయి నర్సింగ్, కౌన్సిలర్ కాముని మురళి, వెటర్నరీ దవాఖాన సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో తెలుగు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...



**చిన్న శంకరంపేట మార్చి 23 ( మన వార్త ప్రతినిధి )** పరాభవ నామ సంవత్సర తెలుగు ఉగాది సంవత్సరం క్యాలెండర్ను సోమవారం చిన్న శంకరం పేట మండల పరిధిలోని గవ్వలపల్లి ఀ రోడ్డు లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నీల శ్యామ్, ప్రముఖ్ దూడ రవీందర్, మహేష్, శ్రీశైలం, సురేష్,లక్ష్మణ్, నర్సింలు, రాజు, శేఖర్, దేవరాజ్, హరిలాల్, తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న సాగర్ నిర్వాసితులపై కపట ప్రేమ చూపుతున్న సీఎం

**-ప్రభుత్వ వైఖరి మార్చుకొని నిర్వాసితులను ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలి...**

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్...**

**గజ్వేల్ మార్చ్ 23 మన వార్త ప్రతినిధి** మల్లన్న సాగర్ నిర్వాసితులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న సీఎం గారి



సిద్దిపేట జిల్లా పర్యటనలో మల్లన్న సాగర్ గురించి మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఎలాంటి హామీలు ఇవ్వకుండా కపట ప్రేమ చూపిస్తున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు ఇప్పటికైనా నిర్వాసితుల పట్ల ప్రభుత్వ వైఖరి మార్చుకొని నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసినారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వస్తున్నారని నిర్వాసిత ప్రజలు గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయంపై మాట్లాడి పెండింగ్ ప్యాకేజీలు పరిహారాలు ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి ఆదుకునే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తారని ఆశగా ఎదురు చూసిన నిర్వాసితుల ప్రజలపై రేవంత్ రెడ్డి గారి పర్యటన నిరాశకు గురి చేసిందని అన్నారు మల్లన్న సాగర్ బాధితుల సమస్యలు తెలిసిన వారిగా గతంలో నిర్వాసితుల పక్షాన దీక్ష చేసిన వారిగా పెద్దన్న పాత్ర పోషిస్తారని ప్రతి ఒక్కరు ఎదురు చూసినారు సిద్దిపేట జిల్లాలో జరిగిన పర్యటనలో మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మించాలనుకున్నప్పుడు నిర్వాసితులను ఒప్పించి వారికి సరియైన ప్యాకేజీలు ఇచ్చి మా ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మిస్తుందని గొప్పగా మాట్లాడుతూ గతంలో అన్యాయానికి గురైన నిర్వాసితుల గురించి మాత్రం మర్చిపోయినారని అన్నారు స్థానికంగా జిల్లా ఇన్చార్జి మంత్రి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,స్థానిక గౌరవ ఎంపీ నిర్వాసితుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడంలో బహిరంగ సభ వేదికపై ముఖ్యమంత్రి గారితో ప్రకటన చేపించడం లో విఫలమైనారని నిర్వాసితులు భావిస్తున్నారు ఇప్పటికైనా పునరాలోచన చేసి ఆర్ అండ్ ఆర్ కాలనీలోని నిర్వాసితుల పక్షాన వారిని ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని వీలైతే క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి దోషులను శిక్షించి న్యాయంగా అర్హులైన నిర్వాసితులకు రావాల్సిన పెండింగ్ పరిహారాలు, ప్యాకేజీలు,ప్లాట్లు,ఇండ్లు వచ్చేలా, కాలనీలో మౌలిక వసతుల ఏర్పాటుకు ఆదేశాలు ఇవ్వాలని నిర్వాసితుల పక్షాన కోరుతున్నామని అన్నారు నిర్వాసితుల పక్షాన ఇదే వైఖరి కొనసాగితే భవిష్యత్తులో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు

## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాటానికి సిద్ధం కావాలి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 23**సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. వారి త్యాగాలు అమూల్యమని, సమాజంలో అన్యాయాలపై పోరాడే ధైర్యాన్ని యువత అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం జాతీయోద్యమ వీరుల ఆశయాలను విస్మరిస్తోందని విమర్శిస్తూ, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని ఆరోపించారు. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం-2020 వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వంపై కూడా విమర్శలు గుప్పిస్తూ, విద్యారంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం, స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకెఎస్ నిజామాబాద్ రూరల్-కామారెడ్డి సంయుక్త జిల్లా కోశాధికారి ఎం. లింబాద్రి, డివిజన్ నాయకులు ఎం. నారగౌడ్, మండల నాయకులు కట్ట రాములు, నిమ్మల రాములు, ఎం. భూమాగౌడ్, సిపిఐ టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. అనిస్, ఏఐపికెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జె. బాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఎం. సాయరెడ్డి, కె. రాంజీ, పివైఎల్ నాయకులు బి. నర్సయ్య, బి. అక్షయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం సంఘటితంగా పోరాడాలని, దేశంలో పెరుగుతున్న కుల, మత విద్వేషాలను అరికట్టాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు..




**మధిర,మార్చి23( మన వార్త)**ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో యాన్యువల్ డే మరియు ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు మంచి విలువలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని, తమ ప్రతిభను అన్ని రంగాల్లో ప్రదర్శిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అలాగే కళాశాల అభివృద్ధికి విద్యార్థులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ వేడుకలో వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ మరియు అధ్యాపక బృందం సభ్యులు డా. పి. సుజాత, డా. ఎస్. ఇందిర, డా. వి. నాగరాజు, డా. కె. రామకృష్ణ, పి. శ్రీనివాస్, పి. లక్ష్మీనారాయణ, షేక్ ఇమ్రాన్, కె. వెంకటేష్, పి. మాధురి, ఎం. హారిక, ఎస్. జ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభ ప్రదర్శనలు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## అక్రమంగా నీటిని తవ్వి విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**-గోపనపల్లి తండాలో భూగర్భ జలాల అక్రమ వినియోగంపై డిప్యూటీ కలెక్టర్ మరియు ఎంఆర్ఓ కి పిర్యాధు చేయడం జరిగింది...**

**శేరిలింగంపల్లి మార్చి 22 (వన వార్త ప్రతినిధి)**నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండాలో కొంతమంది ఇంటి



యజమానులు అనుమతి లేకుండా భూగర్భ జలాలను అధికంగా తవ్వి, లారీ నీటి ట్యాంకర్ల ద్వారా వాణిజ్యంగా విక్రయిస్తున్నారు . ఈ అక్రమ కార్యకలాపాల వల్ల భూగర్భ జల మట్టం గణనీయంగా పడిపోతూ, సమీప ప్రాంతాల ప్రజలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నరూ అని తెలిపారు. ముఖ్యంగా బోర్‌వెల్లు ఎండిపోవడం వల్ల ప్రజల దైనందిన జీవితం కష్టసాధ్యంగా మారిందని, ఇది వెంటనే పరిష్కరించాల్సిన సమస్యగా పేర్కొన్నారు. తెలంగాణ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ చట్టం, 2002 (WALTA) మరియు పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 ప్రకారం ఈ విధమైన అక్రమ వినియోగం నిషేధమని ఆయన గుర్తుచేశారు. అయినప్పటికీ కొందరు వ్యక్తులు చట్టాలను పట్టించుకోకుండా ఈ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, గోపనపల్లి తండాలో తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నీటిని తవ్వి విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పల్లపు సురేందర్ డిమాండ్ చేశారు,అలాగే భవిష్యత్తులో భూగర్భ జలాల పరిరక్షణకు సమర్థమైన చర్యలు చేపట్టి, స్థానిక ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో,రాజు నాయక్, వేణు,శివ ముదిరాజు తదితరులు గోపనపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ నిర్మాణానికి అడ్డుగా ఉన్న దుకాణాన్ని తొలగించాలి...



**చిన్న శంకరంపేట మార్చి 23 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలంలోని మిర్జాపల్లి గ్రామంలో పాఠశాల పరారీ గోడ నిర్మాణానికి అడ్డుగా ఉన్న దుకాణ డబ్బాను తొలగించాలని సోమవారం మిర్జాపల్లి గ్రామస్తులు కోరారు, చిన్న శంకరంపేట మండల పరిధిలోని మిర్జాపల్లి ప్రాథమిక పాఠశాల ప్రహరి గోడ నిర్మాణానికి దుకాణం డబ్బా అడ్డంగా ఉందన్నారు, దీంతో పనులు చేయడానిక ఇబ్బందిగా మారిందని వెంటనే ప్రహరి గోడ నిర్మాణానికి అడ్డుగా ఉన్న డబ్బును తొలగించి గోడ నిర్మాణ పనులను చేపట్టాలని గ్రామస్తులు కోరారు. అదేవిధంగా డబ్బా దుకాణం పూర్తిగా రోడ్డు భౌతిలో ఉన్నదని మూలమలుపు వద్ద దుకాణం ఉండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి...

**-వివిధ ప్రాంతాల ప్రజల నుండి 52 అర్జీల స్వీకరణ...**

**-స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కరరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 23** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్



లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 52 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. అందులో రెవిన్యూ శాఖ 39 , డివిజనల్ పంచాయతీ 5 జిల్లా మేనేజర్ సివిల్ సప్లై , జిల్లా గ్రామీణ అభివృద్ధి , ఎంప్లాయిమెంట్ , సివిల్ కోర్టు , లీగల్ సర్వీస్ అథారిటీ , జిల్లా మార్కెటింగ్ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ వన్ , ఈ ఈ పంచాయతీ రాజ్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జెడ్పీ సి. ఈ. ఓ శోభ రాణి , జిల్లా నాగిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పదిర బ్రిడ్జికి ఎట్టకేళకు మోక్షం....

**-బస్సులు భారివాహానాలు వెంకటాపురం ఆవునూర్....**
**-రామలక్ష్మణపల్లి పదిర నుండి వచ్చిపోయే వాహానాలకు ఏర్పాటు దారి మళ్లింపు...**



**ఎల్లారెడ్డిపేట మార్చి 23 : (మన వార్త ప్రతినిధి )**ఎల్లారెడ్డిపేట మండలం పదిర బ్రిడ్జి వద్ద సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహాదారి లో గుంత ఏర్పడి రోడ్డు కుంగిపోవడంతో గత ఐదు నెలలుగా వాహానాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఎట్టకేలకు అధికారులు సోమవారం బస్సులు భారీ వాహానాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వెంకటాపూర్ నుండి ఆవునూర్ రామలక్ష్మణ పల్లి పదిర గ్రామం నుండి సిరిసిల్ల కామారెడ్డి రహదారి మీదుగా రాకపో రాకపోకలకు ఏర్పాటు చేశారు, అదే విదంగా చిన్న వాహానాలకు పదిర హరిదాసనగర్ గ్రామాల మధ్యగల వంతెన నుండి పెద్దమ్మ గుడి సమీపంలోని సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి గుండా దారి మళ్లింపు ఏర్పాట్లు చేశారు. సిరిసిల్ల కామారెడ్డి రెండు వైపుల వెళ్లే ప్రయాణికులు దీనిని గమనించాలని అధికారులు కోరుతున్నారు


## రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుని కి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం



**ఎల్లారెడ్డిపేట మార్చి 23 : (మన వార్తా ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కుంభాల సుధాకర్ రెడ్డి ని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించింది, మండల అధ్యక్షులు కుంభాల సుధాకర్ రెడ్డి తో పాటు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మండల కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వంగల శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కొండ లింగంపల్లి గ్రామానికి చెందిన జంగపద్మారెడ్డి ని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన గోగూరి చిన్న శ్రీనివాస్ రెడ్డిలను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండా డి రామిరెడ్డి , డైరెక్టర్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి గణపతి నాయక్ రాజన్నపేట సర్పంచ్ బాపురెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి నంది కిషన్ , గుర్రాల రాజురెడ్డి, మూర్తి వెంకటేష్ రమేష్ గౌడ్ జనార్ధన్ చందు సంతోష్ ప్రతాపరెడ్డి తదితరులు ఏకగ్రీవంగా గెలుపొందిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు

## ప్రశాంతమైన వాతావరణంలో 10 పరీక్షలు నిర్వహించాలి...

**-స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కరరావు...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 23** పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం రోజు యాదగిరి గుట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు , విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా , ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు , విద్యుత్ , ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసున్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం భూమి పూజ చేసిన సర్పంచ్ స్రవంతి..



**రామాయంపేట మార్చి 23( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు సోమవారం భూమి పూజ నిర్వహించారు. స్థానిక దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న శివాజీ విగ్రహం ఏర్పాటుకు స్థానిక సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో విగ్రహ నిర్మాణాన్ని త్వరలో పూర్తిచేసి ప్రారంభోత్సవం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు శివాజీ మహారాజ్ అని, యువత శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబు నాయక్, వాడు సభ్యులు పాటు అధికారులు యువజన సంఘాల నాయకులు దుర్గ మాత యూత్ అధ్యక్షుడు చాకలి శ్యామ్, మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్, శ్యామ్ రెడ్డి, శ్రీశైలం రెడ్డి, కొప్పుల హనుమాన్లు, బిక్షపతి, శ్రీశైలం, సత్యపాల్, నాగరాజు, రమేష్ చారి, తదితరులు పాల్గొన్నారు

## గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక రక్షణ కల్పించాలి...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 23** సాంకేతిక విప్లవం నేపథ్యంలో ఉద్భవించిన గిగ్ ఎకానమీలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అసెంబ్లీలో ప్రస్తావించారు. ఉబార్ , ఓలా , స్విగ్గి , జోమోటో వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సేవలు అందిస్తున్న యువత నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఎండ , వాన , పగలు , రాత్రి అనే తేడా లేకుండా ప్రజల అవసరాలను తీర్చడంలో గిగ్ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరికి సరైన ఉద్యోగ భద్రత లేదు. ప్రమాదాలు జరిగినప్పుడు ఆదుకునే నాథుడు లేక అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఆరోగ్య భీమా , పెన్షన్ , ప్రమాద భీమా వంటి కనీస సామాజిక భద్రతా సౌకర్యాలు వీరికి అందడం లేదు. గిగ్ వర్కర్లను కేవలం భాగ స్వాములు గానే చూడ కుండా , వారిని కార్మికులుగా గుర్తించి ప్రత్యేక విధానాలను రూపొందించాలి. వారికి వర్తించేలా ప్రమాద భీమా మరియు ఆరోగ్య భీమా పథకాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి. సమాజంలో అంతర్భాగంగా ఉన్న ఈ అసంఘటిత రంగ కార్మికుల కష్టాన్ని గుర్తించి , ప్రభుత్వం వారి ఉజ్వల భవిష్యత్తు కోసం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై అనిల్ కుమార్

**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మార్చి 23**గంభీరావుపేట మండల కేంద్రంలోని యాంకర్ వాయిస్ ఓవర్ లింగన్నపేట బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం స్థానిక ఎస్సై అనిల్ కుమార్ ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని 18 సంవత్సరాల నుండి హరిహర ఆటో యూనియన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఇలాంటి అరుదైన కార్యక్రమాలు చేపట్టాలని వారు సూచించారు ప్రజలకు వేసవికాలంలో దప్పికతో ఇబ్బందులు పడకూడదని ప్రజలకు చల్లటి సురక్షితమైన నీరు ప్రతి ఏటా బస్టాండ్ ఆవరణలో 18 సంవత్సరాల నుండి చలివేంద్రం పెట్టి జిల్లా ప్రసాదం అందించడం చాలా సంతోషకరం అని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లం ఉపసర్పంచ్ నర్సింలు వార్డు సభ్యులు మాజీ ఉపసర్పంచ్ దుబాసిరాజు హరిహర ఆటో యూనియన్ అధ్యక్షులు సత్యనారాయణ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బాపూరావు కోశాధికారి రాజు కాంగ్రెస్ నాయకులు గంగి స్వామి జోగు సురేష్ వార్డు సభ్యులు వేణుగోపాల్ నాయకులు చారి పాపారావు తదితరులు పాల్గొన్నారు

## రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ శివలింగం...**

**జహీరాబాద్, మార్చి 23 (మన వార్త):** రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని జహీరాబాద్ పట్టణ




సర్కిల్ ఇన్స్పెక్టర్ పోలీస్ ఎస్ శివలింగం అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో సిఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సీఐ శివలింగం ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్య బాధితులకు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందించడంలో, రక్తదాన శిబిరాలు ఎంతో దోహద పడుతున్నాయని అన్నారు. రక్తం దానం చేయడం మంచి పరిణామమని, విస్తృతంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై ఉద్యమాలు చేయడంతో పాటు సామాజిక సేవలోనూ సీఐటీయూ ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేష్, మహేశ్వర్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజు శ్రీ రామాయణ పారాయణ క్రతు మహా యజ్ఞం...

**-స్వర్ణగిరిలో వసంత నవరాత్రి మహోత్సవాలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 23** భూలోక వైకుంఠంగా కీర్తించ బడుతున్న స్వర్ణగిరి



శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం రోజు వసంత నవరాత్రి మహోత్సవాల సందర్భంగా నిర్వహింపబడుతున్న శ్రీ రామాయణ పారాయణ క్రతు మహాయజ్ఞం నాలుగవ రోజు భక్తి , వైభవాల సమ్మేళనంగా ఘనంగా కొనసాగింది. ప్రాతః కాలంలో యాగశాలలో వేద పండితుల వేదమంత్ర ఘోషల మధ్య శ్రీ మద్రామాయణ పారాయణం అత్యంత శ్రద్ధాభక్తులతో నిర్వహించ బడింది. అనంతరం జగత్క్షేమం , సర్వలోక మంగళం , భక్తుల సకల మనోరథాల సాధనార్థం విశేష హోమ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించ బడ్డాయి. ఈ దివ్య మహోత్సవాలలో పాల్గొనడానికి అనేక ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి , యజ్ఞశాలలో జరుగుతున్న పవిత్ర కర్మలను దర్శిస్తూ తమ భక్తిని సమర్పించుకున్నారు. వేదఘోషలు , హోమాగ్ని జ్వాలల మధ్య క్షేత్రం ఆధ్యాత్మిక కాంతితో పరవశ మై , భక్తుల హృదయాలలో దైవానుభూతిని నింపింది. శ్రీవారి కృపాకటాక్షాలు సమస్త భక్తజనులపై ప్రసరించి , ఆయురారోగ్యాలు , ఐశ్వర్యాలు , సద్భాగ్యాలు కలగాలని ఆ స్వర్ణగిరీషున్నీ కరుణాకటాక్షాలు మీకు మీ కుటుంబానికి ఉండాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## అప్ టు ద్యూడ్ రీజనింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు శిక్షణ



**మన వార్త ప్రతినిధి గంధరావుపేట మార్చి 23** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ మరియు కెరియర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఆప్టిట్యూడ్ మరియు రీజనింగ్ పైన శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది టాస్క్ అండ్ కెరియర్ గైడెన్స్ సెల్ కు ఆర్డినేటర్ డాక్టర్ జై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షత జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రీజనింగ్ అనేది మాత్రమే కాకుండా గ్రూప్ 1 గ్రూప్ 2 స్టాఫ్ సెలక్షన్ కమిషన్ బ్యాంకింగ్ వంటి ఎగ్జామ్స్ కి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు టాస్క్ కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో విద్యార్థులు కోడింగ్ డీకోడింగ్ చేయడం పజిల్స్ తొందరగా చేయడం షార్ట్ కట్ మెథడ్స్ ఉపయోగించి తొందరగా ప్రాబ్లం సాల్వ్ చేయడం నేర్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమానికి రిసార్ట్స్ పర్సన్ గా మ్యాజిక్ బస్సు నాంది ఫౌండేషన్ నుండి ఈ సాగర్ బాబు విద్యార్థులకు ఆప్టిట్యూడ్ ఇంజనీరింగ్ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చాలా అంశాలపై వివరణలు ఇచ్చారు దాదాపు 50 నుంచి 60 మంది విద్యార్థులు పాల్గొని రిసోర్చ్ పర్సన్ ద్వారా ఆప్టిట్యూడ్ మరియు రిసలింగ్ పైన డౌట్స్ను నివృత్తి చేసుకున్నావు ఈ కార్యక్రమంలో కళాశాల విద్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్ డాక్టర్ వై ఆంజనేయులు పాక ధర్మపురి ఆది విష్ణు వాణి మనోహర్ శ్రీనివాస్ బిక్షమయ్య సూచన కృష్ణ ప్రసాద్ తదితర అధ్యాపక అధ్యాపక కేతర బృందం పాల్గొన్నారు

## బీసీలకు నమ్మకద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీ...



**-వనపర్తి జిల్లా టీఆర్పి యూత్ అధ్యక్షులు జి.రవికుమార్...**

**పెబ్బేరు.మార్చి 23 (మన వార్త ప్రతినిధి)**రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని,ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా బీసీలకు నమ్మకద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై వనపర్తి జిల్లా టీఆర్పి యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ విమర్శలు చేశారు. ఈ మేరకు బడ్జెట్ లో బీసీలకు జరిగిన మోసంపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో మండలం మరియు జిల్లా వ్యాప్తంగా నిరసనలతో ధర్నా కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా టీఆర్పి జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్.. మాట్లాడుతూ.. 42శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామని,రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ హామీలను అమలు చేయకపోవడంతో ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుత బడ్జెట్ కేవలం అంకెల గారడి మాత్రమేనని,ఇది బీసీల సంక్షేమం కోసం కాకుండా కేవలం ఓసీల దోపిడీ కోసం రూపొందించిన బడ్జెట్ అన్ని మండిపడ్డారు. బీసీలను నమ్మించి గొంతు కోస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గద్దె దించి తీన్మార్ మల్లన్న సారథ్యంలో రాజ్యాధికారం సాధించే వరకు పోరాటం ఆపేదిలేదని స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్ అమలుచేసి 9వ షడ్యూల్ లో పొందుపరచాలని,బీసీ సబ్ ప్లాన్ అమలుపరిచి చట్టబద్ధత కల్పించాలని,ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా శాసన మండలి సభ్యుల ఆమోదం లేకుండా దొంగతనంగా ఖర్చు చేసిన కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని పక్కదారిపట్టించిన వారిపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించి ప్రజా ధనాన్ని లూటి చేసేందుకు సహకరించిన వారిపై విచారణ చేపట్టి,వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 60 శాతం జనాభా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో కేవలం 6 శాతం నిధులు మాత్రమే కేటాయించగా, తక్కువ శాతం ఉన్న వర్గాల చేతిలో అధిక శాతం బడ్జెట్ ఉండటం సామాజిక న్యాయానికి విరుద్ధమని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యూత్ నాయకులు,అభిమానులు మరియు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## త్యాగధనుల స్ఫూర్తితో నవ సమాజ నిర్మాణం షాహిద్ దివస్ ఘనంగా నిర్వహణ



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త)మార్చ్ 23** సత్యశోధక్ పాఠశాలలో విప్లవ వీరులు భగత్ సింగ్, శివరామ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్ థాపర్‌ల 95వ వర్ధంతి సందర్భంగా షాహిద్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ, స్వేచ్ఛ కోసం ప్రాణత్యాగం చేసిన ఈ మహనీయుల త్యాగాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని అన్నారు. వారి విప్లవాత్మక ఆలోచనలు, దేశభక్తి భావాలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం, బాధ్యతను పెంపొందించడం ద్వారానే అమరవీరులకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. యువత దేశభక్తిని ఆచరణలో చూపిస్తూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ బస్టాండ్ లలో తనిఖీలు చేపట్టిన నార్కోటిక్ డాగ్, బాంబు స్క్వాడ్ బృందాలు...




**రామాయంపేట మార్చి 23 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మండల కేంద్రంలోని బస్టాండ్ మరియు జన సమూహాల ప్రదేశంతో పాటు అక్కన్నపేట రైల్వేస్టేషన్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్,మరియు బాంబు స్క్వాడ్ బృందాలు సంయుక్తంగా ఆకస్మికంగా తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు ఇతర నేరాలను నివారించడానికి తనిఖీలు చేపడం జరిగిందని ప్రజలలో భద్రత భావాలను కలిగించడానికి నార్కోటిక్ డాగ్ మరియు బాంబు స్క్వాడ్ బృందాలతో తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు.

## రైతుల పక్షాన సిఎంకి ప్రత్యేక కృతజ్ఞతలు...

**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ లు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 23** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి



తెలంగాణ రాష్ట్ర రైతుల పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ విప్ లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సాయం "రైతు భరోసా" నిధులను విడుదల చేశారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో మీటర్ నొక్కి నిధులను విడుదల చేశారు. రైతుల ఖాతాల్లో నిధులు జమకావడం తో రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. 45 రోజుల్లోగా 9 వేల కోట్ల రూపాయలు రైతులందరి ఖాతాల్లో నిధులు చేరి పోతాయని ప్రకటించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ లు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , బాలు నాయక్ , చింతకుంట విజయ రామనారావు , యాన్నం శ్రీనివాస్ రెడ్డి , వేముల వీరేశం , అద్దంకి దయాకర్ , బల్మూర్ వెంకట్ తదితరులు పాల్గోన్నారు.

## బిజెపిపార్టీనుండి బిఆర్ఎస్ పార్టీలోకి ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ పిల్లి దేవేందర్ తో పాటు యువకులు చేరిక




**కల్వకుర్తి, మార్చ్ 23 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు వెల్దండ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఎనిమిదో వార్డ్ మెంబర్ పిల్లి దేవేందర్ తో పాటు గంగాపురం శేఖర్.రోహిత్ సింగ్ యువకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలోకి రావడం జరిగింది.ఈ సందర్భంగా ఎనిమిదో వార్డ్ బిజెపి పార్టీ కౌన్సిలర్ పిల్లి దేవేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టాడని బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలుగా ప్రజలకు చేసింది ఏమీ లేదని వెల్దండ మండల కేంద్రం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి స్వచ్ఛందంగా రావడం జరిగిందని వారు అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ వెల్దండ మండల కేంద్రంలో సి.సి.రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరెన్నో అభివృద్ధి పనులు జరిగాయి అంటే బిఆర్ఎస్ హయాంలోని జరిగాయని బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ పిల్లి దేవేందర్. అలాగే యువకులు గంగాపురం శేఖర్. రోహిత్ సింగ్ లను పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి. మాజీ ఎంపిటిసి లింగం. వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్.సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ నిరంజన్.12వ వార్డ్ కౌన్సిలర్ శేఖర్. జంగిలి యాదగిరి. జంగిలీ ప్రసాద్. కోట్ల శేఖర్.జంగిలి ఆనంద్. ఉడుత శేఖర్. సైదులు. టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

## అసెంబ్లీలో భువనగిరి ఎమ్మెల్యే గళం...

**-బస్వాపూర్ భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 23** బస్వాపురం ప్రాజెక్టు భూ నిర్వాసితుల



సమస్యలపై సోమవారం రోజు అసెంబ్లీలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన గళం వినిపించారు. బస్వాపురం ప్రాజెక్టు ఆర్అండ్ ఆర్ ప్యాకేజీలు , అసంపూర్తి పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని , దీంతో పెండింగ్ లో ఉన్న పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పలుమార్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షలు చేసి కొంతవరకు ఇప్పటికే పరిష్కార చర్యలు తీసుకున్నమన్నారు. రూ.30 కోట్ల వరకు నిర్వాసితులకు పరిహారం చెల్లించారని తెలిపారు. దీంతో కొంత మేరకు రిజర్వాయర్ లో నీళ్లు నింపే అవకాశం ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వరంగల్–హైదరాబాద్ మార్గంలో రాయగిరి వద్ద బైపాస్ రోడ్డు కటింగ్ చేసి కల్వర్టు నిర్మించడం ద్వారా కాలువకు నీళ్లు విడుదల చేసే మార్గం సుగమం చేశారన్నారు. దీంతో బునాది గాని కాలువలోకి గోదావరి నీళ్లు పారుతూ భువనగిరి , వలిగొండ మండలాల్లోని 20కి పైగా చెరువులు , కుంటలు నిండే అవకాశం ఏర్పడిందన్నారు. ఇందుకు మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు చెబుతున్నామని తెలిపారు. అయితే అక్కడక్కడ కాలువలపై ఓటీలు , ఫీడర్ కెనాల్స్ నిర్మించాల్సి ఉందన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రూ.134 కోట్లు పెండింగ్ నిధులు ఇవ్వాల్సి ఉందని , వాటిని విడుదల చేసి నిర్వాసితులను ఆదుకుని , రైతులకు సాగునీటిని అందించి మేలు చేయాలని కోరారు. ఇటు భువనగిరి–నల్లగొండ మార్గంలో బస్వాపురం కెనాల్ అసంపూర్తి పనులు పూర్తి చేస్తే వలిగొండ మీదుగా రామన్న పేట , చిట్యాల వరకు గోదావరి నీళ్లు వెలుతాయని అందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## బిజెపి నాయకుల అరెస్టు...



**జహీరాబాద్, మార్చి 23 (మన వార్త):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శిస్తూ, అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న బీజేపీ నాయకులను చిరాక్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె రాజేందర్ రెడ్డి అరెస్టు చేశారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపు మేరకు బిజెపి నాయకులు అసెంబ్లీ ముట్టడికి బయలు దేరారు. తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించి అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న బిజెపి నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. రైతు భరోసాను అందరికీ వేయాలని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని బిజెపి నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జగన్, జిల్లా కార్మిక సభ్యులు, జగన్నాథ్, నాయకులు పాండు, స్వామి, ఓంకార్, జరప్ప, ఓంకార్ ఉన్నారు.

## ఉరి కొయ్యలు చెరసాలలు ఉద్యమాన్ని అపలేవు :అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ...




**కల్వకుర్తి మార్చి 23 మనవార్త ప్రతినిధి** తలకొండపల్లి పట్టణ కేంద్రంలో రాష్ట్ర భాజపా పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెల్లకుండా ఈరోజు ఉదయం కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంబిజెపినాయకులను అక్రమంగాఅరెస్టులు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మాట్లాడే "కాంగ్రెస్ ప్రభుత్వం" అదే ప్రజాస్వామ్యాన్ని నేడు కాళ్లతోతొక్కుతోందిముందస్తుగా అరెస్టుగా కల్వకుర్తి బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్, బిజెపి ప్రధాన కార్యదర్శి హరికాంత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు పుట్ట నాగరాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఈసరి బాలకృష్ణ, నూకం శివ ఆచారి అన్న మిత్రమండలి ఉన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు ఆధ్వర్యంలో జరగనున్నఅసెంబ్లీముట్టడికార్యక్రమాన్నిఅడ్డుకునేందుకురాష్ట్రవ్యాప్తంగా బీజేపీ నాయకులపై ముందస్తు అరెస్టులు చేయించడం..ఇది వారి భయాన్ని బహిర్గతం చేస్తోంది.

## వేములవాడ భీమేశ్వర ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ సౌకర్యాలపై ఈవో రమాదేవి పరిశీలన



**వేములవాడ మార్చి 23(మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయంలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.దర్శనానికి వచ్చే వృద్ధ భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ర్యాంపును పరిశీలించి, అది ఎలా ఉపయోగపడుతోంది అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆలయంలో ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీటి సౌకర్యం సక్రమంగా వస్తుందో లేదో నల్లాను ఓపెన్ ద్వారా పరిశీలించారు.భక్తులు స్వామివారికి కొబ్బరికాయలు కొట్టిన అనంతరం కూర్చొని కొబ్బరి ముక్కలు తినే ప్రదేశాలను కూడా ఈవో పరిశీలించారు. ఆ సమయంలో కొబ్బరి ముక్కలు చిన్నచిన్నగా విరిగి నేలపై పడిపోవడంతో అవి భక్తుల కాళ్లకు గుచ్చుకుని గాయాలు కావడం, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని భక్తులకు సూచించారు. అనంతరం అక్కడ ఉన్న కొబ్బరి ముక్కలను స్వయంగా ఏరివేసి డస్ట్బిన్లో వేశారు. తదుపరి శానిటేషన్ సిబ్బందిని పిలిపించి ఆ ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే ఆలయంలో ఉన్న రూ.100 శీఘ్ర దర్శనం, రూ.300 అతి శీఘ్ర దర్శనం, రూ.200–500 కోడె టికెట్ల కౌంటర్లను పరిశీలించి టికెట్ల జారీ విధానాన్ని తెలుసుకున్నారు. ఆలయంలోని వివిధ ప్రదేశాలను తిరిగి పరిశీలించి భక్తులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, ఎస్పీఎఫ్ సిబ్బంది ఈవో వెంట ఉన్నారు

## గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రతి వీధికి రహదారుల నిర్మాణం చేపట్టిన గ్రామ సర్పంచ్



**మన వార్త( 23మార్చ్ 2026)**వికారాబాద్ జిల్లా,చౌడపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా వీధిలో ప్రజలందరికీ రాకపోకలకు అంతరాయం లేకుండా అంతఃర్గత రోడ్లునిర్మాణంను MGNREGSనిధుల నుండి 5లక్షల రూపాయలతో జైన యాదయ్య ఇంటి నుండి సింగరమోని రాములు ఇంటి వరకు సీసీ రోడ్ ను ప్రారంభించిన మండిపల్ గ్రామ సర్పంచ్ నాగరాజ్ యాదవ్. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నడ్డీ మనీషా నవీన్, వార్డ్ సభ్యులు చెందు, మల్లయ్య, నర్సిములు, అనురాధసాయికుమార్, సంతోషకుమార్, విజయకుమార్,Ae శివకుమార్ గౌడ్,అధికారులు,గ్రామపెద్దలు యువకులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్దోగంలో భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ బోనాలు...




**ఎల్లారెడ్డిపేట, మార్చి 23:(మన వార్తా ప్రతినిధి )**రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్దోగంలో భాగంగా చిదుగు దేవరాజ్ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు.వివరాల్లోకి వెళితే ఎల్లమ్మ సిద్దోగంలో భాగంగా పోచమ్మ బోనాలు తీయడం జరిగింది. శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం లో భాగంగా పుట్టకు దనిపోయడం జరిగింది.ఎరుకలి బుట్టలో రేణుక ఎల్లమ్మను ,లందకాడి నుండి ఎల్లమ్మను ఎదుర్కోవడం జరిగింది.చిదుగు దేవరాజు గౌడ్ ఇంటి నుండి ఏడంత్రాల బోనం ఊరేగింపుతో ఎదురుకోవడం జరిగింది. గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్ గౌడ్ వేములవాడ అమ్మవారి సేవ జోగిని రక్షిత, జోగిని హనీ మరియు కుటుంబ సభ్యులతో అంగరంగ వైభవంగా బోనాలు తీసి ఆటపాటలతో చూపరులను ఆకట్టుకున్నారు మంగళవారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ –జమదగ్నిల కళ్యాణం ఘనంగా జరిపించబడును కావున ప్రతి ఒక్కరు ఇట్టి వివాహానికి హాజరై భక్తులు మొక్కులు చెల్లించుకోవాలని గౌడ కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముష్కం కిషన్ గౌడ్, అతికం గంగాధర్ గౌడ్, ముష్కం లక్ష్మీనారాయణ గౌడ్ తదితర గౌడ కులస్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ దివాకర టి. ఎస్ కు లేఖ

**-ధర్మవరం నుండి చెరుకూరు వరకు నూతన రోడ్డు నిర్మించాలని...**

**వాజేడు మార్చి 23 మనవార్త** ధర్మవరం గ్రామం నుండి చెరుకూరు గ్రామం వరకు 5 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రోడ్డు నిర్మించాలని పేరూరు,చింతురు,అయ్యవారిపేట, ధర్మవరం సర్పంచులు ,గ్రామస్తుల సంతకాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్




రెడ్డికి,ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ కు ముత్యబోయిన మహేందర్, గౌరారపు చంద్రశేఖర్,గగ్గురి నగేంద్ర లేఖ రాసి పోస్ట్ చేశారు.కొన్ని సంవత్సరాల కాలం నుండి ధర్మారం నుండి చెరుకూరు గ్రామాల మధ్యలో ఉన్న రోడ్డు గుంతలు పడి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.రోడ్డు గుండా ఇసుక క్వారీ లారీలు నడవడంతో, సింగిల్ రోడ్డు కావడంతో ధర్మారం నుండి చెరుకూరు గ్రామాలకు ప్రయాణం ప్రజలకు నరకప్రాయంగా ఉందని,డబల్ రోడ్డు విస్తరణ కొరకు పలుమార్లు ఎమ్మెల్యే కు దరఖాస్తు ఇచ్చిన ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు రోడ్డు విస్తరణకు చేయుటకు అనుమతులు ఇవ్వలేదంటూ రోడ్డు విస్తరణ పనులు చేయలేమనే సాకుతో సంవత్సరాలు గడిసిపోతున్నాయి.ప్రజల ఇబ్బందులను పట్టించుకునే నాధుడు కరువయ్యారు. ఇసుక లారీలు నడిచే సమయంలో అనేకసార్లు ప్రజలు ప్రమాదాలకు గురి అయ్యాయని,ధర్మవరం, అయ్యవారిపేట,చింతూరు గ్రామపంచాయతీల యువకులు ఈ రకంగా నైనా ప్రయత్నం చేద్దామని నిర్ణయించుకుని అన్ని గ్రామాల సర్పంచులతో సంతకాలు సేకరించి,ప్రజలతో సంతకాల సేకరణ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికీ ,జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.తక్షణమే ధర్మవరం నుండి చెరుకూరు డబల్ రోడ్డు విస్తరణ పనులు అయ్యేందుకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ పనులు ప్రారంభించాలని లేఖలో రాసారు.

## వేములవాడలో శ్రీరామనవమి కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు...



**వేములవాడ మార్చి 23 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 27-03-2026 శుక్రవారం జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి ఆలయ పార్కింగ్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. భక్తులు సౌకర్యంగా కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు 15 సెక్టార్లుగా విభజించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమాన్ని భక్తులు స్పష్టంగా వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే భద్రతా దృష్ట్యా బ్యారికేడ్లు, ఏర్పాటు చేయడంతో పాటు భక్తులు నడవడానికి గ్రీన్ మ్యాట్లు పరచనున్నారు. భక్తుల కోసం త్రాగునీరు, మజ్జిగ వంటి పానీయాలు అందుబాటులో ఉంచనున్నారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు, టెంట్లు, విద్యుత్ దీపాలు, కూలర్లు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు స్వామివారి అన్నప్రసాదం పంపిణీ కూడా నిర్వహించనున్నారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో. ఎల్. రమాదేవి ఆలయ ఉద్యోగులకు సూచించారు.

## వేములవాడ తిప్పాపూర్ గోశాలలో గోవుల సంరక్షణపై ఈవో సమీక్ష...



**వేములవాడ మార్చి 23 (మన వార్త )** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న తిప్పాపూర్ గోశాలను ఆలయ ఈవో. ఎల్. రమాదేవి పరిశీలించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని గోశాలలో గోవులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించారు. గోవులకు ఎండ వేడి తాకకుండా ఉండేందుకు షెడ్డు చుట్టూ గ్రీన్ నెట్ ఏర్పాటు చేయడం, కూలర్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయడం, చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలను పరిశీలించారు. అలాగే గోవులకు తాగునీరు, కార్న్ సైలేజ్,(పశువులకు ఇచ్చే ప్రత్యేక ఆహారం) సరైన విధంగా అందుతున్నాయా అనే విషయాన్ని కూడా పరిశీలించారు. గోవులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి, వాటికి పెట్టి గోవులు తింటున్నాయా లేదా అని కూడా ఈవో రమాదేవి చూశారు. గోవుల ఆరోగ్య పరిస్థితిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోవులకు ఎలాంటి లోటు రాకుండా పూర్తి స్థాయిలో సంరక్షణ కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీఎస్ ఏర్పాటు పరిశీలించిన కలెక్టర్




**-సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సందర్శన...**

**రాజన్న సిరిసిల్ల, మార్చి - 23 (మన వార్త )**తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్) ఏర్పాటుకు కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో స్కూల్, జూనియర్ కళాశాల కొనసాగుతుండగా, పరిశీలించి.. విద్యార్థుల సంఖ్య, ఎన్ని గదులు, ఎంత విస్తీర్ణంలో ఉందో ఆరా తీశారు. గ్రౌండ్, కంప్యూటర్ ల్యాబ్ కూడా పరిశీలించారు. పరిశీలనలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి...

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్ 167 అర్జీల రాక...**

**రాజన్న సిరిసిల్ల, మార్చి 23 (మన వార్త )**సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 167 అర్జీల రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు. రెవెన్యూ శాఖకుహౌ62, గృహ నిర్మాణ శాఖకు 28, డీఆర్డీఓకు 19, జిల్లా పంచాయతీ కార్యాలయం 9, ఉపాధి కల్పన అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్పీ కార్యాలయానికి 5 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు 4, జిల్లా విద్యాధికారి, జిల్లా వైద్యాధికారి, జిల్లా సంక్షేమ శాఖ, నీటి పారుదల శాఖ, సెస్ ఎండీకి 3 చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, మైనింగ్ శాఖ అధికారి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు 2 చొప్పున, మత్స్య శాఖ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి, ఈడీఎం, ఈఈ ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సబ్ రిజిస్టర్ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ...



**రాజన్న సిరిసిల్ల, మార్చి - 23 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని గీతా నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఏ, బీ వింగ్ పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా పరిశీలించారు సౌకర్యాలను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు కలెక్టర్ పరిశీలన..



**ఇల్లందకుంట,మార్చి23( మన వార్త ప్రతినిధి ):**అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 25 నుండి జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సోమవారం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. కలెక్టర్ తోపాటు అడిషనల్ కలెక్టర్ తానాజి వాకడే,ఏసిపి మాధవి,ఆర్డీఓ రమేష్,తహసిల్దార్,పోలిస్ అధికారులు,ఆలయ చైర్మన్ రామారావు, ఇఓ సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కు సన్మానం..



**జమ్మికుంట, మార్చి 23( మన వార్త ప్రతినిధి ):**జమ్మికుంట పట్టణ పరిధిలోని బ్రహ్మకుమారిస్ (ఓం శాంతి) వారి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ను వారి నిలయానికి గౌరవంగా ఆహ్వానించి ఘనంగా సన్మానం చేశారు. జ్ఞాపికను అందజేశారు. బ్రమ్మకుమరీలు శాంతి మార్గం ద్వారా జమ్మికుంట పట్టణన్నీ అభివృద్ధి పథంలో తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావేద్), కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్వింటాల్ పత్తి గరిష్ఠ ధర 7550




**జమ్మికుంట,మార్చి 23( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తికి సోమవారం రూ 7,550 పలికింది. 12 వాహనాలలో 124 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు. మోడల్ ధర రూ 7,000, కనిష్ట ధర రూ. 6000 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. క్రయవిక్రయాలు మార్కెట్ చైర్ పర్సన్ స్వప్నా సదానందం,కార్యదర్శి రాజా పరిశీలించారు.

## అడ్డదారి సంపాదనే ధ్యేయంగా కొంతమంది వ్యక్తుల తీరు...

**-ఇలాంటి వారితో వ్యాపారస్తులకు ఇబ్బందులు...**

**డెస్క్, మర్చి 23(మనవార్త )** రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణ కేంద్రంగా చేసుకొని కొంతమంది వ్యక్తులు గ్రూపుగా ఏర్పడి అడ్డదారి సంపాదనే ధ్యేయంగా వ్యాపారస్తుల వద్ద , ప్రజల వద్ద డబ్బులు గుంజాలనే ఆలోచనతో ఇబ్బందులకు గురి చేస్తూన్న వైనం స్థానికంగా గుసగుసలాడుతుంది. ప్రస్తుత కాలంలో వ్యాపారాలు సైతం అంతంతమాత్రంగానే నడుస్తున్నాయి అంటూ, నెత్తి నోరు కొట్టుకుంటున్న వ్యాపారస్తులు. ఇలాంటి సందర్భంలో ఇబ్బందులకు ఏంటని పలువురి ఆవేదన. ఇలాంటి వారి వల్ల ప్రస్తుత సమాజంలో ప్రజలకు, అధికారులకు కంటిలో నలుసుగా ఇబ్బందికర వాతావరణం ఏర్పడే ప్రమాదం ఉంది . మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అనే ధోరణితో వీరు ముందుకు సాగుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇలాంటి సందర్భంలో ప్రజలను, వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఇలాంటి వ్యక్తుల పీడ పోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. త్వరలో పూర్తి ఆధారాలతో వివరణాత్మక సంచిక మీ ముందుకు రాబోతుంది.



## కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- ఏప్రిల్ 1 నుంచి 3 వరకు ఉత్సవాల నిర్వహణ...
- భక్తులకు తాగునీరు, పార్కింగ్, వైద్య సదుపాయాల ఏర్పాట్లు...
- భద్రత, పరిశుభ్రతపై అధికారులకు కఠిన ఆదేశాలు...

**జగిత్యాల, మార్చి 23:** కొండగట్టులో నిర్వహించనున్న చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 1 నుండి 3వ తేదీ వరకు జరిగే ఉత్సవాలకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు తాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భక్తులు ప్రయాణించే మార్గాల వెంట చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం 7 వాహన పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల్లో నీడ, తాగునీరు అందుబాటులో ఉంచాలని, రాత్రి వేళల్లో సరిపడ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కాలి నడకన వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. మాల ధారణ తీసివేత, కేశ ఖండన, కోనేరు ప్రాంతాల్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. కేశ ఖండన కేంద్రాలు, షవర్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతా పరంగా 64 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితులకు మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అగ్నిమాపక వాహనాలు కూడా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాత్రివేళల్లో నడిచి వచ్చే భక్తులకు రేడియం స్టిక్కర్లు పంపిణీ చేయాలని, పోలీస్ కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉత్సవాల సమయంలో పరిశుభ్రతను కాపాడేందుకు తగిన సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, కోనేరు నీటిని శుభ్రపరచాలని సూచించారు. ప్రసాదం పంపిణీ కోసం తగిన సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల సమన్వయ బాధ్యతలను ఆర్డీవో పి. మధుసూధన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆలయ ఈఓ అంజనా రెడ్డి, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.







# బంగారం, వెండి ధరలు పతనం...



**హైదరాబాద్,** ఈ ఏడాది ప్రారంభంలో ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు ఇప్పుడు పడిపోతున్నాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో ఈ విలువైన లోహాల ధరలు గణనీయంగా తగ్గుతున్నాయి.సోమవారం ట్రేడింగ్‌లో అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌కు 4377.95 డాలర్లకు పడిపోయి నాలుగు నెలల కనిష్ఠానికి చేరింది. వరుసగా తొమ్మిదో రోజు కూడా బంగారం ధర తగ్గడం మార్కెట్‌లో ఆందోళన కలిగిస్తోంది. గతవారం ప్రారంభంలో ఇదే ధర 5000 డాలర్లకు పైగా ఉండటం గమనార్హం. అదే సమయంలో వెండి ధర కూడా ఔన్స్‌కు 65.74 డాలర్లకు పడిపోయింది.దేశీయ మార్కెట్‌లో కూడా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఏప్రిల్ ఫ్యూచర్స్‌లో 10 గ్రాముల బంగారం ధర 4.59 శాతం తగ్గి రూ.1,37,862కు చేరగా, మే ఫ్యూచర్స్‌లో వెండి ధర 5.70 శాతం పడిపోయి కిలోకు రూ.2.13 లక్షల వద్ద ట్రేడవుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,390గా ఉండగా, వెండి కిలో ధర రూ.2.20 లక్షలుగా నమోదైంది.ఈ ధరల పతనానికి ప్రధాన కారణాలు అనేకం. పశ్చిమాసియా యుద్ధం కారణంగా చమురు ధరలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణ భయాలు పెరిగాయి. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే అవకాశాలు, డాలర్ బలపడటం కూడా బంగారం, వెండి ధరలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.ఇక ప్రధాన కేంద్ర బ్యాంకులు□ముఖ్యంగా యూఎస్ ఫెడరల్ రిజర్వ్, బ్యాంక్ ఆఫ్ జపాన్□వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడం కూడా బులియన్ మార్కెట్‌పై ఒత్తిడి పెంచుతోంది.మొత్తానికి, అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో బంగారం, వెండి ధరలు ప్రస్తుతం క్షీణత దిశగా సాగుతున్నాయి. వచ్చే రోజుల్లో పరిస్థితులు ఎలా మారుతాయన్నది గ్లోబల్ ఆర్థిక పరిణామాలపై ఆధారపడి ఉంటుంది.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపన్ను చట్టం..





**హైదరాబాద్,** దేశంలో కొత్త ఆదాయ పన్ను వ్యవస్థకు శ్రీకారం చుట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. 'కొత్త ఆదాయ పన్ను చట్టం-2025'ను ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తీసుకురానుంది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్ను చెల్లింపుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు.ప్రస్తుతం 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు పొందిన ఆదాయానికి పాత ఆదాయ పన్ను చట్టం 1961 ప్రకారమే పన్నులు లెక్కించి రిటర్నులు ఫైల్ చేయాల్సి ఉంటుంది. కొత్త చట్టం ప్రభావం 2026-27 ఆర్థిక సంవత్సరంలో సంపాదించే ఆదాయంపై మాత్రమే ఉంటుందని నిపుణులు వివరించారు.ఈ మార్పులను దశలవారీగా అమలు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఇప్పటికే 'ఆదాయపు పన్ను నిబంధనలు-2026'ను నోటిఫై చేసింది. ఈ కొత్త విధానంలో పన్ను చెల్లింపుదారులకు కొంత ఊరటనిచ్చే మార్పులు కూడా ఉన్నాయి.వేతన జీవులకు ముఖ్యంగా హెచ్ఆర్ఏ మినహాయింపుల పరిమితిని పెంచడం, 50 శాతం హెచ్ఆర్ఏ కేటగిరీలోకి మరిన్ని నగరాలను చేర్చడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు. పిల్లల విద్య అలవెన్స్‌ను నెలకు రూ.3,000, హాస్టల్ అలవెన్స్‌ను రూ.9,000 వరకు పెంచారు.అదే సమయంలో, హెచ్ఆర్ఏ వంటి మినహాయింపులకు సంబంధించిన డాక్యుమెంటేషన్, డిక్లరేషన్ నిబంధనలను కఠినతరం చేశారు. పన్ను వ్యవస్థను సులభతరం చేయడానికి 'ఫైనాన్షియల్ ఇయర్', 'అసెస్‌మెంట్ ఇయర్' అనే పదాల స్థానంలో 'ట్యాక్స్ ఇయర్' అనే ఒకే పదాన్ని ప్రవేశపెట్టనున్నారు.ఇక ఐటీ రిటర్నుల ఫైలింగ్‌ను మరింత సులభంగా చేయడానికి కొత్త ఫార్మాట్‌లు, నంబరింగ్ వ్యవస్థను కూడా ప్రవేశపెట్టనున్నారు. దీంతో పన్ను చెల్లింపుదారులకు స్పష్టత పెరిగి, సందిగ్ధత తగ్గుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.మొత్తానికి, కొత్త ఆదాయపన్ను చట్టం అమలుతో పన్ను వ్యవస్థలో సరళత, పారదర్శకత పెరగనుందని అధికారులు చెబుతున్నారు.

# గెలాక్సీ ఎస్ 26పై భారీ తగ్గింపు నెలాఖరు వరకే ప్రత్యేక ఆఫర్



**హైదరాబాద్,** ప్రముఖ టెక్నాలజీ సంస్థ శామ్సంగ్ గెలాక్సీ ఎస్ 26 ప్రీమియం స్మార్ట్‌ఫోన్ శామ్సంగ్ గెలాక్సీ ఎస్ 26పై వినియోగదారులకు ఆకట్టుకునే రీతిలో భారీ ధర తగ్గింపును ప్రకటించింది. ఇప్పటికే మార్కెట్లో మంచి డిమాండ్ సంపాదించుకున్న ఈ ఫోన్‌పై అకస్మాత్తుగా ధర తగ్గించడం టెక్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉండే ఈ ఆఫర్‌తో ప్రీమియం ఫోన్ కొనాలనుకునే వారికి మంచి అవకాశం లభించింది.ఈ స్మార్ట్‌ఫోన్ 12 జీబీ ర్యామ్, 256 జీబీ స్టోరేజ్ వేరియంట్ ప్రారంభ ధర రూ.87,999గా ఉండేది. అయితే తాజా ఆఫర్‌లో భాగంగా కంపెనీ నేరుగా రూ.8,000 తగ్గించడంతో ప్రస్తుతం ఈ ఫోన్ రూ.79,999కే లభిస్తోంది. దీనికి తోడు ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై అదనపు రాయితీలు, పాత ఫోన్ ఎక్స్ఛేంజ్ ఆఫర్లు కూడా అందుబాటులో ఉండటంతో మొత్తం ధర మరింత తగ్గే అవకాశం ఉంది. అయితే ఈ ప్రత్యేక తగ్గింపు ఆన్‌లైన్‌లో కాకుండా కేవలం ఆఫ్‌లైన్ స్టోర్లలో కొనుగోలు చేసిన వారికి మాత్రమే వర్తించడం గమనార్హం.ఫీచర్ల విషయానికి వస్తే, గెలాక్సీ ఎస్ 26లో 6.3 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్‌ప్లే ఉండి 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌ను అందిస్తుంది. శక్తివంతమైన ఎక్సినోస్ 2600 ప్రాసెసర్‌తో ఈ ఫోన్ వేగవంతమైన పనితీరును ఇస్తుంది. ఫోటోగ్రఫీ కోసం వెనుక భాగంలో 50 మెగాపిక్సెల్ ప్రధాన కెమెరా, 12 మెగాపిక్సెల్ అల్ట్రావైడ్, 10 మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్‌లతో ట్రిపుల్ కెమెరా వ్యవస్థను అందించారు. ముందు కెమెరా కూడా క్లియర్ సెల్ఫీల కోసం అనుకూలంగా ఉంటుంది. 4300 ఎంఏహెచ్ బ్యాటరీతో పాటు 25 వాట్ల ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్ ఉండటంతో రోజంతా నిరంతర వినియోగానికి సరిపడే సామర్థ్యాన్ని కలిగి ఉంది.ఈ ఆఫర్ మార్చి 21 నుంచి మార్చి 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. దీంతో తక్కువ ధరలో ప్రీమియం స్మార్ట్‌ఫోన్ కొనాలనుకునే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తానికి, ధర తగ్గింపుతో గెలాక్సీ ఎస్ 26 మరింత ఆకర్షణీయమైన ఎంపికగా మారింది.

# నార్మల్ పెట్రోల్ vs పవర్ పెట్రోల్ మీ వాహనానికి ఏది బెస్ట్ పూర్తి వివరాలు




**హైదరాబాద్,** పెట్రోల్ బంక్‌కి వెళ్లినప్పుడు చాలా మందికి ఒకే సందేహం వస్తుంది సాధారణ పెట్రోల్ పోయించాలా? లేక పవర్ (ప్రీమియం) పెట్రోల్ వాడాలా? ధర ఎక్కువగా ఉండటంతో చాలామంది పవర్ పెట్రోల్ వాడితే మైలేజీ పెరుగుతుందని లేదా ఇంజిన్ లైఫ్ ఎక్కువ అవుతుందని భావిస్తారు. కానీ ఈ రెండు ఇంధనాల మధ్య ఉన్న అసలు తేడా టెక్నికల్‌గా అర్థం చేసుకుంటే మీ వాహనానికి సరైన ఎంపిక చేయడం సులభం అవుతుంది.సాధారణ పెట్రోల్, పవర్ పెట్రోల్ మధ్య ప్రధాన తేడా ఆక్టేన్ రేటింగ్‌లో ఉంటుంది. ఆక్టేన్ అంటే ఇంధనం ఇంజిన్‌లో ఎంత సజావుగా మండుతుందో సూచించే ప్రమాణం. సాధారణ పెట్రోల్‌లో ఈ రేటింగ్ సాధారణంగా 87 నుంచి 91 వరకు ఉంటుంది. పవర్ పెట్రోల్‌లో ఇది 91 నుంచి 95 వరకు ఉంటుంది. ఆక్టేన్ తక్కువగా ఉంటే ఇంధనం అసమానంగా మండి ఇంజిన్‌లో "నాకింగ్" అనే శబ్దం వస్తుంది. అధిక ఆక్టేన్ ఉన్న పవర్ పెట్రోల్ ఈ సమస్యను తగ్గిస్తుంది.పవర్ పెట్రోల్‌లో ప్రత్యేకమైన డిటర్జెంట్లు, రసాయనాలు కలుపుతారు. ఇవి ఇంజిన్ లోపల పేరుకుపోయే కార్బన్‌ను తొలగించి ఫ్యూయల్ ఇంజెక్టర్లు, వాల్వ్‌లను శుభ్రంగా ఉంచుతాయి. దీని వల్ల ఇంజిన్ పనితీరు కొంత మెరుగుపడుతుంది. అయితే ఇది ప్రతి వాహనానికి అవసరం అనుకోవడం తప్పు.ధర విషయానికి వస్తే పవర్ పెట్రోల్ లీటరుకు కొన్ని రూపాయలు ఎక్కువగా ఉంటుంది. దీనికి కారణం అధిక శుద్ధి ప్రక్రియ, అదనపు కెమికల్స్ వినియోగం. అందుకే దీని తయారీ ఖర్చు కూడా ఎక్కువగా ఉంటుంది.ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే మీ వాహనానికి ఏ ఇంధనం సరిపోతుందో అది మీ ఇంజిన్ డిజైన్‌పై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా మనం వాడే బైక్‌లు, స్కూటర్లు, సాధారణ కార్లు తక్కువ కంప్రెషన్ ఇంజిన్‌లతో ఉంటాయి. వీటికి సాధారణ పెట్రోల్ సరిపోతుంది. పవర్ పెట్రోల్ వాడినా మైలేజీ పెద్దగా పెరగదు. కానీ హై-పర్ఫార్మెన్స్ కార్లు, స్పోర్ట్స్ వాహనాలకు మాత్రం అధిక ఆక్టేన్ అవసరం ఉంటుంది. అలాంటి వాటిలో పవర్ పెట్రోల్ వాడటం మంచిది.మొత్తానికి, ఖరీదైన పవర్ పెట్రోల్ అన్నది ప్రతి వాహనానికి అవసరం కాదు. మీ వాహనం మాన్యువల్‌లో సూచించిన ఇంధనాన్ని వాడటం ఉత్తమం. అవసరం లేకుండా అదనపు ఖర్చు చేయకుండా, సరైన ఇంధనంతో వాహనాన్ని మెయింటైన్ చేయడం ద్వారా మంచి పనితీరు పొందవచ్చు.

## ‘ఉస్తాద్ భగత్ సింగ్’లో రాశి ఖన్నా పాత్రపై విమర్శలు




**హైదరాబాద్,** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలకు ముందు భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రమోషన్లలో హీరోయిన్ రాశి ఖన్నా కూడా చురుకుగా పాల్గొని, తన పాత్రకు మంచి ప్రాధాన్యం ఉంటుందని చెప్పింది. అయితే సినిమా విడుదల తర్వాత పరిస్థితి మాత్రం పూర్తిగా భిన్నంగా మారింది. ప్రేక్షకుల అభిప్రాయం ప్రకారం, రాశి ఖన్నా పాత్ర ఫస్ట్ హాఫ్‌కే పరిమితమైపోవడం పెద్ద మైనస్‌గా మారింది. అంతేకాకుండా ఆమెను మానసిక సమస్యలతో బాధపడే పాత్రలో చూపించడం కూడా అంతగా కనెక్ట్ కాలేదని టాక్ వినిపిస్తోంది. లుక్స్ విషయంలో కూడా రాశి ఖన్నా ఆకట్టుకోలేకపోయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ‘కాలర్ ఎత్తరా’ పాటలో కనిపించినప్పటికీ, ఆ సాంగ్ కూడా ఆమెకు పెద్దగా ఉపయోగపడలేదని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమాలో హీరో ఎలిమెంట్స్‌కి ఎక్కువ ప్రాధాన్యం ఉండటంతో, ఆమె పాత్ర హైలైట్ అయ్యే అవకాశమే లేకపోయిందని విశ్లేషణలు ఉన్నాయి. ఇక సెకండాఫ్‌లో అయినా ఆమె పాత్రకు ప్రాధాన్యం పెరుగుతుందని ప్రేక్షకులు భావించినా, దర్శకుడు హరీష్ శంకర్ ఆ దిశగా కథను మలచలేదని తెలుస్తోంది. దీంతో మొత్తం మీద రాశి ఖన్నా పాత్ర తేలిపోయిందనే విమర్శలు వస్తున్నాయి. ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే ఈ సినిమా కథను పూర్తిగా వినకుండా ఈ ప్రాజెక్ట్‌కు ఒప్పుకున్నానని రాశి ఖన్నా చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కెరీర్ పరంగా పెద్దగా ఉపయోగం లేని పాత్రలో నటించడంపై సినీ విశ్లేషకులు కూడా ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అయితే టాలీవుడ్‌లో ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోయినా, బాలీవుడ్‌లో మాత్రం రాశి ఖన్నా బిజీగా కొనసాగుతోంది. ఇప్పటికే పలు హిందీ ప్రాజెక్టులు ఆమె చేతిలో ఉండటంతో, అక్కడ తన కెరీర్‌ను బలపరచుకునే ప్రయత్నంలో ఉందని సమాచారం.

## మార్చి చివరి వారంలో ఎంటర్‌టైన్‌మెంట్ జోష్..




**హైదరాబాద్,** చూస్తుండగానే మార్చి నెల చివరి వారం మొదలైంది. ఈ నెలలో ఇప్పటికే పెద్ద సినిమాలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోగా, ఇప్పుడు చిన్న సినిమాల సమయం వచ్చింది. కంటెంట్ ఆధారంగా ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నంలో యంగ్ హీరోలు, కొత్త కథలతో ముందుకొస్తున్నారు. ఈ వారం థియేటర్లలో విడుదలవుతున్న చిత్రాల్లో ‘బ్యాండ్ మేళం’ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించిన ఈ చిత్రం గ్రామీణ నేపథ్యంలో బావ–మరదళ్ల ప్రేమకథగా తెరకెక్కి మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే ప్రియదర్శి, ద్రిషిక చందర్ నటించిన సైకాలజికల్ థ్రిల్లర్ ‘సుయోధన’ మార్చి 27న విడుదలకు సిద్ధమైంది. హీరోకి మాత్రమే కనిపించే ప్రత్యేక శక్తి చుట్టూ తిరిగే ఈ కథ ఆసక్తిని రేకెత్తిస్తోంది. కామెడీ ఎంటర్‌టైనర్ అభిమానుల కోసం సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా నటించిన ‘గోట్’ చిత్రం కూడా మార్చి 26న రిలీజ్ కానుంది. క్రికెట్ నేపథ్యంతో సరదాగా సాగే ఈ సినిమా వినోదాన్ని పంచనుంది. ఇదే సమయంలో తమిళంలో రూపొందిన ‘యూత్’ చిత్రం తెలుగు డబ్బింగ్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. స్కూల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథ యూత్‌ను ఆకట్టుకునేలా ఉంటుంది. ఇక సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన ‘హ్యాపీ రాజ్’ చిత్రం మార్చి 27న విడుదల కానుంది. ఈ చిత్రంతో ఒకప్పుడు టాలీవుడ్‌లో గుర్తింపు పొందిన అబ్బాస్ మళ్లీ తెరపై కనిపించనుండటం విశేషం. ఇక ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో కూడా ఆసక్తికర కంటెంట్ అందుబాటులోకి రానుంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ‘బైట్’ వెబ్ సిరీస్, ‘ప్రెటీ లేథల్’ సినిమా మార్చి 25న స్ట్రీమింగ్‌కు వస్తున్నాయి. నెట్‌ఫ్లిక్స్‌లో ‘హార్ట్ బ్రేక్ హై’ మూడో సీజన్, ‘మర్దానీ 3’ వంటి కంటెంట్ విడుదలవుతోంది. జియో హాట్‌స్టార్, జీ5, ఆహా, ఈటీవీ విన్ వంటి ప్లాట్‌ఫామ్‌ల్లో కూడా పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇటీవలి కాలంలో బాక్సాఫీస్ ట్రెండ్ మారిపోయింది. స్టార్ హీరోలు కాకపోయినా, మంచి కంటెంట్ ఉంటే సినిమాలు విజయవంతం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వారం విడుదలవుతున్న చిన్న సినిమాలు కూడా తమ కథ, కథనాలతో ప్రేక్షకుల మనసులు గెలుచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. మొత్తానికి, మార్చి చివరి వారంలో చిన్న సినిమాలే పెద్దగా ఎంటర్‌టైన్ చేయబోతున్నాయి.

## దేశవ్యాప్తంగా ఫ్యాన్ పార్కులు..



**న్యూఢిల్లీ,** క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి కౌంట్‌డౌన్ మొదలైంది. మార్చి 28నసన్‌రైజర్స్ హైదరాబాద్ మరియు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుండగా, స్టేడియానికి వెళ్లలేని అభిమానుల కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి దేశవ్యాప్తంగా ప్రత్యేకంగా ‘ఫ్యాన్ పార్కులు’ ఏర్పాటు చేస్తోంది. ఈ ఫ్యాన్ పార్కుల ప్రధాన ఉద్దేశ్యం ప్రేక్షకులకు స్టేడియంలో మ్యాచ్ చూస్తున్న అనుభూతిని కలిగించడం. భారీ తెరలపై ప్రత్యక్ష ప్రసారం, సంగీత కార్యక్రమాలు, ఆహార స్టాళ్లు, చిన్నారుల కోసం ఆట స్థలాలు వంటి అనేక వినోద కార్యక్రమాలు ఇందులో ఉంటాయి. అదనంగా వర్చువల్ బ్యాటింగ్, బౌలింగ్ అనుభవాలు, ఫేస్ పెయింటింగ్ వంటి వినోదాలు అభిమానులను ఆకట్టుకోనున్నాయి. మూడు వారాల పాటు ప్రతి శని, ఆదివారాల్లో దేశంలోని ఐదు నగరాల్లో ఈ ఫ్యాన్ పార్కులు నిర్వహించనున్నారు. మొదటి వారంలో రోహ్తక్, భోపాల్, నాగ్‌పూర్, తుమకూరు, కృష్ణా నగర్ నగరాల్లో ప్రారంభం కానుండగా, రెండో వారంలో మథుర, జోధ్‌పూర్, మైసూరు, భువనేశ్వర్, నిజామాబాద్ నగరాల్లో కొనసాగుతాయి. మూడో వారంలో మీరట్, నడియాద్, రత్నగిరి, కోయంబత్తూర్, రూర్కెలా నగరాల్లో అభిమానులకు ఈ అనుభవం లభించనుంది. ప్రత్యేకంగా తెలంగాణలోని నిజామాబాద్ అభిమానులకు రెండో వారంలో ఈ అవకాశం దక్కనుంది. ఇప్పటికే 2015లో ప్రారంభమైన ఈ ఫ్యాన్ పార్క్ కాన్సెప్ట్, ఐపీఎల్ ఉత్సాహాన్ని ప్రతి ప్రాంతానికి చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈసారి మరింత విస్తృతంగా నిర్వహిస్తూ, అభిమానులకు మరపురాని అనుభూతిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## స్టేడియానికి వెళ్లక్కర్లేదు టికెట్ అక్కర్లేదు..




**న్యూఢిల్లీ,** దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 సందడి మొదలైంది. స్టేడియానికి వెళ్లి మ్యాచ్ చూడలేని అభిమానుల కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి భారీ ఏర్పాట్లు చేసింది. టికెట్ లేకుండానే స్టేడియంలో మ్యాచ్ చూస్తున్న అనుభూతిని అందించేందుకు ఫ్యాన్ పార్కుల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లోని 15 నగరాల్లో ఈ ఫ్యాన్ పార్కులను ఏర్పాటు చేస్తున్నారు. మూడు వేర్వేరు వారాంతాల్లో (శని, ఆదివారాలు) ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ప్రతి వారంలో ఐదు నగరాల్లో అభిమానులకు ఈ ప్రత్యేక అనుభవం అందుబాటులో ఉంటుంది. మొదటి వారం మార్చి 28, 29 తేదీల్లో రోహ్‌తక్, భోపాల్, నాగ్‌పూర్, తుమకూరు, కృష్ణానగర్ నగరాల్లో ఫ్యాన్ పార్కులు నిర్వహించనున్నారు. రెండో వారం ఏప్రిల్ 4, 5 తేదీల్లో మథుర, జోధ్‌పూర్, నిజామాబాద్, మైసూరు, భువనేశ్వర్ నగరాల్లో ఏర్పాట్లు ఉంటాయి. మూడో వారం ఏప్రిల్ 11, 12 తేదీల్లో మీరట్, నడియాడ్, రత్నగిరి, కోయంబత్తూరు, రూర్కెలా నగరాల్లో అభిమానులకు ఐపీఎల్ జోష్ అందించనున్నారు. ఫ్యాన్ పార్కులు కేవలం మ్యాచ్ చూసే ప్రదేశాలు మాత్రమే కాకుండా చిన్న పండుగలా ఉంటాయి. భారీ తెరలపై ప్రత్యక్ష ప్రసారం, సంగీత కార్యక్రమాలు, వినోదం, ఆహార కేంద్రాలు, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు వంటి అనేక సౌకర్యాలు ఉంటాయి. అదనంగా వర్చువల్ బ్యాటింగ్, బౌలింగ్ అనుభవాలు, ఫేస్ పెయింటింగ్, 360 డిగ్రీల ఫోటో బూత్‌లు అభిమానులకు కొత్త అనుభూతిని ఇస్తాయి. 2015లో ప్రారంభమైన ఈ ఫ్యాన్ పార్క్ కాన్సెప్ట్, స్టేడియాలకు దూరంగా ఉన్న నగరాల్లో కూడా ఐపీఎల్ ఉత్సాహాన్ని తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా తెలంగాణలోని నిజామాబాద్ అభిమానులకు రెండో వారంలో ఈ అవకాశం దక్కడం ప్రత్యేకంగా మారింది. ఈసారి మరింత ఆధునిక సదుపాయాలతో ఫ్యాన్స్‌కు మరపురాని అనుభూతిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com